ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Gram: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంది

బ్యానర్	249 కిం మీ కరకు కిం మీ	రు 4-00
కంట్రాక్టు	250 కిం మీ 12 కిలోలు	2-00
కంపెనీ డిండర్లు, కోర్టు నోటీసులు		5-00
కంపెనీ అర్థవార్షికపద్దు కిం మీ		రు. 4-00
స్టాండర్డ్ బ్యానర్		రు. 30/-
కంట్రాక్టు 120 స్టాండర్డ్, 12 కిలోలు		రు. 25/-

(సరకార్థ 10% అదనం)
వివరాలకు : అడ్వర్టైజ్ మెంట్ మేనేజర్

112863

నూయింగ్ మెషీన్‌లు అన్నింటిలోకి శ్రేష్ఠమైనవి యెల్డర్ రిజిస్టర్డ్
సూయింగ్ మెషిన్
BEST IN ALL SEWING MACHINES
సంప్రదించండి: ఆంధ్ర సూయింగ్ మెషీన్ కంపెనీ
న్యూ బ్రిడ్జి లోపల, హైదరాబాద్, ఫోన్: 44728.

సంపుటి : 13 సంచిక 236 • సికిందరాబాద్ 19—6—1973 మంగళవారం • 6 పేజీలు : 14 పైసలు

కేంద్రఉద్యోగులకు 7 నుండి 10 రూపాయల మేర అదనపు కరువుభత్యం

గడచిన మే నెలనుండి మంజూరు చేస్తూ అధికార ప్రకటన

ఎయిడెడ్ కాలేజి టీచర్లకు కొత్త డి.ఎ.

హైదరాబాద్, జూన్ 18 (యు.ఎన్.ఐ)

ఎయిడెడ్ కాలేజీలలో పని చేస్తూ యు.జి.సి. స్కేళ్ళ ప్రకారం వేతనాలు పొందుతున్న అధ్యాపకులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 7 నుండి 10 రూపాయల వరకు ఉండేవిధంగా అదనపు కరువుభత్యాన్ని మంజూరు చేసినది. ఇది 1972 ఆగస్టు ఒకటవ తేదీనుండి అమలులోకి వస్తుంది.

స్వీడన్ విదేశాంగమంత్రితో స్వరణ్ సింగ్ చర్చలు

స్టాక్‌హోమ్ జూన్ 18

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు స్వీడన్ ప్రధాని ఒలోఫ్‌పాల్మే తోనూ చర్చలు జరుపుతున్నారు. తర్వాత విదేశాంగమంత్రి శ్రీ ఆస్టర్ ఎరిక్సన్‌తో చర్చలు ప్రారంభించారు.

ధరలు పెరిగిపోయిన దృష్ట్యా తాత్కాలిక ప్రాతిపదికపై సహాయక చర్య

న్యూఢిల్లీ, జూన్ 18 (పి టి ఐ, యు.ఎన్ ఐ)

నెలకు 575రూపాయలకు మించకుండా వేతనం పొందుతున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులకు గడచిన మే నెలనుండి తాత్కాలిక పద్ధతిపై అదనపు కరువు భత్యం లభిస్తుందని నేడు ప్రకటించారు

ఇటీవల ధరలు పెరిగినందున ఈ అదనపు కరువుభత్యం ఇస్తున్నారు. ఈ భత్యం 7 రూపాయలనుండి 10 రూపాయల మధ్య ఉంటుంది.

85 రూపాయల వరకు కరువుభత్యం 7 రూపాయలు, 85 నుండి 210రూపాయల వరకు కరువుభత్యం 8 రూపాయలు, 210 నుండి 575 వరకు వివరన తగు పద్ధతిలో 10 రూపాయలు ఉంటుంది.

మూడవ వేతనాల కమిషనీ సిఫారుసులకై పరిశీలించి నిర్ణయం గైకొనేలోగా తాత్కాలిక పాతిపదికపై ఇస్తున్న ఈ కరువు భత్యాన్ని ప్రభుత్వం పొడుగాపై తుది నిర్ణయం గైకొన్న తర్వాత డి.ఎ.ను లెక్కించడమైనది.

కడ్డవపుడు దానిలో ఈ అదనపు కరువు భత్యాన్ని సరుబాటు చేస్తారు.

ఈ అదనపు డి. ఎ. చెల్లించడంవల్ల ప్రభుత్వానికి వరమాన ఆర్థిక సంవత్సరంలో 29 కోట్ల 40 లక్షలు అర్థవుతాయి. పూర్తిగా సంవత్సరంలో 85 కోట్ల 98 లక్షలు అర్థవుతాయి.

పాక్ దరఖాస్తు పై ప్రపంచ కోర్టు విచారణ వాయిదా

హేగ్ జూన్, 18 (రాయిటర్)

పాక్ యుద్ధశిబిరం సమస్యపై పాకిస్తాన్ పెట్టుకున్న దరఖాస్తు పై రేపు జరుగవలసిన విచారణను వాయిదావేసినట్టు ప్రపంచ న్యాయస్థానం ప్రకటించినది.

పసిఫిక్ సముద్రంలో ఫ్రాన్స్ అణుపరీక్షలను నిషేధించాలని కోరుతూ ఆస్ట్రేలియా పెట్టుకున్న దరఖాస్తు పై విచారణపూర్తి చేయడానికి వీలుగా కోర్టు ఈ నిర్ణయం గైకొన్నదని పరిశీలకులు అంటున్నారు

నిక్సన్‌తో శిఖరాగ్ర చర్చలకు బ్రెజ్నేవ్ రాక

వాషింగ్టన్ జూన్ 18 (రాయిటర్)

ఆర్థికసహకారం అణ్వాయుధ పోటీ నివారణగురించి ప్రెసిడెంట్ నిక్సన్‌తో చర్చలు జరపడానికి సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ సెక్రటరీ లియొనిడ్ బ్రెజ్నేవ్ నేడిక్కడికి వచ్చారు.

వైట్‌హౌస్‌వారిలో బ్రెజ్నేవ్ హెలికాప్టర్‌లో దిగుతుందగా 21 విరంగుల వేళ్ళాట్టు. నిక్సన్ ముందుకువెళ్ళి ఆయనకు హార్దిక మైన స్వాగతం చెప్పారు.

ఈ శిఖరాగ్ర సమావేశం ఒక "పెద్ద ముందడుగు"అని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తాజా ఆశాజనకమైన వాతావరణంలో ఈ సమావేశం ప్రారంభమవుతున్నది.

నిక్సన్ మాట్లాడుతూ గత సంవత్సరం తాను రష్యా వెళ్ళినప్పుడు ఉభయ దేశాల సంబంధాలలో నూతనవాతావరణాన్ని పారంభించే ఒప్పందంపై సంతకాలు జరిగాయని అన్నారు.

ప్రపంచమంతా ఈ సమావేశాన్ని ఎంతో ఆసక్తితో చూస్తున్నదని ప్రపంచంలోని రెండు మహాశక్తివంతమైన దేశాలు కలిసి పనిచేసే శాంతికి అవకాశాలు బాగా పెరుగుతాయని కూడా అన్నారు. మన సమావేశాలు ఆశలను నిరాశలుగా చేయవని నేను విశ్వసిస్తున్నాను అని అన్నారు

దీనికి సమాధానంగా బ్రెజ్నేవ్ రష్యన్ భాషలో మాట్లాడారు. మానవ జాతికి శాంతి మయమైన భవిష్యత్తు చేకూర్చడానికి మన ఈ చర్చలు తోడ్పడగలవని బ్రెజ్నేవ్ అన్నారు.

అంతరిక్ష యానంలో వ్యోమగాముల రికార్డు

అంతరిక్ష కేంద్రం, జూన్, 18 ఎ.పి.

స్కైలాబ్ వ్యోమగాములు ముగ్గురు ఇంతవరకు అంతరిక్షంలో అతిదీర్ఘ కాలం గడపడం పూర్తి చేసిన తొలి వ్యోమగాములైనారు.

ఈ ముగ్గురు వ్యోమగాములు రెండు సంవత్సరాల క్రింత రష్యా వ్యోమగాములు సాధించిన రికార్డును అధిగమించారు. 1971లో "సోయుజ్" వ్యోమ నౌకలో రవ్వన్ వ్యోమ గాములు 28 రోజుల 18 గంటల 22 నిముషాలు ప్రయాణంచేసారు. సోయుజ్ వ్యోమ నౌక భూమికి దిగుతుండగా ప్రమాదానికి గురి కావడంతో ముగ్గురు వ్యోమ గాములు మరణించారు.

కార్లస్ కాబాడ్ తోపెన్ కెర్విన్, పాల్ విట్జ్-ఈ ముగ్గురు వ్యోమ గాములు భారత కాలమానం ప్రకారం 12 గంటల 52 నిముషాలకు ఈ రికార్డు స్థాపించారు

యుద్ధఖైదీల సమస్యపై భుట్టో చైనా విదేశాంగమంత్రి చర్చలు

న్యూఢిల్లీ జూన్ 18 (పి టి ఐ)

భారత దేశంలో పాకిస్తానీ యుద్ధఖైదీలు "అక్రమనిర్బంధాన్ని"గురించి 195కమందిని బంగ్లాదేశ్‌కు నేర విచారణ నిమిత్తం అప్పగించాలన్న ప్రతిపాదన గురించి చైనా విదేశాంగ మంత్రి చీ పెంగ్-ఫీతో నేడిక్కడ పాక్ అధ్యక్షుడు జుల్ఫీ. ఎ. భుట్టో చర్చలు జరిపారు.

మన దేశంనుండి ఆఫ్రికాకు రైలు పెట్టెల ఎగుమతి

మద్రాసు జూన్ 18 (యు. ఎన్. ఐ)

మద్రాసువద్దగల ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ తొలిసారిగా ఆఫ్రికా ఖండానికి రైలు పెట్టెలను ఎగుమతి చేసున్నది.

15 లక్షల రూపాయల విలువగల ఆరు రైలు పెట్టెలను జాంబియా ఈ ఫ్యాక్టరీ నుండి దిగుమతి చేసుకుంటున్నది.

బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాలనుండి పోటీ ఉన్నప్పటికీ మన దేశానికి ఈ ఆర్డరు లభించింది.

ఇకమీదట ఆఫ్రికాదేశాలనుండి రైలు పెట్టెలకోసం మరిన్ని ఆర్డర్లు రాగలవని కాచిస్తున్నట్లు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ జె. మథన్ చెప్పారు

ఈ ఆరు పెట్టెలను ఈ నెలాఖరులోగా జాంబియాకు నౌకల ద్వారా రవాణా చేసారని ఆయన వెల్లడించారు.

ఈ రాజ్యాన్నిబట్టి మరిన్ని ఆర్డర్లు రావడం అధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఈ సాంవత్సరం పూర్తిస్థాయిలోనుండుతుందని ఇక్కడ ఇక ఏటా 750 రైలు పెట్టెలు తయారవుతాయని ఆయన చెప్పారు.

సలహా దారులకు మంత్రుల స్థానం ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం

మోటారు ఆపరేటర్ల రిట్‌లను ఆమోదిస్తూ హైకోర్టు తీర్పు

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్ జూన్ 18

రాష్ట్రపతిపాలన నెలకొల్పిన తర్వాత మంత్రిమండలి అధికారాలన్నిటినీ మూత ఉమ్మడిగా సలహాదారుకు దఖలుపేసూ గవర్నర్ రూపొందించిన వ్యవహార నిబంధనలోని ఒకటి (బి) నిబంధన రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు అభిప్రాయపడినది.

ఇన్సూరుట్ల జాతీయకరణ పరిహారాన్ని పురస్కరించుకొని కొందరు అపరేటర్లు దాఖలుచేసిన రిట్ పిటిషన్లపై తీర్పు వెలువరూ న్యాయమూర్తి శ్రీ యస్. ఓబుల్ రెడ్డిపై అభిప్రాయాన్ని ప్రకటించారు. ఆ రిట్ పిటిషన్లను ఆమోదించారు.

మంత్రిమండలి గవర్నర్‌కు జవాబుదారీగా ఉండదు. అది రాష్ట్రపతి పరిపాలనలో జవాబుదారుగా ఉంటుంది. అయినా దాని సలహా గవర్నర్ బద్ధులై వ్యవహరించాలి. కాని గవర్నర్ సలహాదార్ల సలహాకు గవర్నర్ బద్ధులై ఉండవలసిన అవసరం లేదు. వారు గవర్నర్ కింద పనిచేసే అధికారులు తన కింద పనిచేసే అధికారులను రాజ్యాంగ తీర్పు మంత్రులకు లభించే ప్రతిపత్తిని ఇస్తూ అధికారాలను దఖలుచేయడానికి వీలులేదని న్యాయమూర్తి అన్నారు.

ఆ కారణం చేత గవర్నర్‌కు చూపకుండానే సలహాదారు పదవి కేసులో దరఖాస్తు దారులను తమ అభ్యంతరాలను హోమ్‌శాఖ కార్యదర్శి ముందు విన్నవించుకోవాలని ఆదేశిస్తూ వారి పేరిన ఉత్తర్వు చెల్లదని న్యాయమూర్తి ప్రకటించారు

మోటారు వాహనాల చట్టం లోని 68 డి సెక్షన్ ప్రకారం సలహాదారు ఆ ఉత్తర్వు చేశారు. దానిని రాయలసీమ చిత్తూరు జిల్లాల అపరేటర్లు కోర్టులో సవాలు చేశారు

దానిపై కోర్టు సలహాదారులకు రాజ్యాంగం మంత్రులకు కల్పిస్తున్న స్థానాన్ని ఇవ్వడానికి వీలులేదని తీర్పు చెప్పినది.

సమైక్యతావాదుల ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాద్ జూన్ 18 (పి.టి.ఐ.)

సమైక్యత వాదులైన కాంగ్రెస్ శాసన సభ్యులలో తెలంగాణా ప్రాంతంవారు నేడు సమావేశమై ముల్కీ రూల్సు ప్రతిష్ఠంభనకు పరిష్కారం సాధించడానికి పూనుకున్న కృషి సందర్భంగా వివిధవర్గాల వాయకులతో చర్చలు జరుపడానికి అరుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

సమైక్యత వాదులైన కాంగ్రెస్ శాసన సభ్యులలో ఆంధ్ర ప్రాంతంవారు నియమించుకున్న ఇటువంటి మరొక ఉపసంఘం సభ్యులు చర్చలు జరుపుతారు.

ఆంధ్ర ప్రాంత సమైక్యతావాద శాసన సభ్యులు రాష్ట్ర సమైక్యతకు అవరోధాలుగా తాము భావిస్తున్న అంశాలన్నిటిని రద్దు చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కె. సి. పంతకు ఇటీవల మెమొరాండం సమర్పించారు.

దీనికి ప్రతిగా తెలంగాణాలోని సమైక్యతావాదులు ఇప్పుడు పరస్పర సంతకాలతో ప్రకటనం తప్ప వేరేమార్గం లేదనీ అంతకంటే దిగిపోవడానికి వీలులేదని వాదిస్తున్నారు.

ఇది ఇలాఉండగా, చేర్పులువాదులసంస్థయైన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి పరిస్థితిని సమీక్షించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవడానికి ఈనెల 28వ తేదీన సమావేశం కానున్నది.

బెంగాల్‌లో ముగ్గురు నక్సలైట్లనుగ్రామస్తులు పట్టిఇచ్చిన సంఘటన

కృష్ణగిరి జూన్ 18 (యు.ఎన్.ఐ)

కొంతకాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న ముగురు నక్సలైట్లను వాడియాపల్లి లోని బోయిరాగ్రామంలో ప్రజలు నిన్న పట్టుకొని పోలీసులకు అప్పగించారని పోలీస్‌అడిషనల్ సూపరింటెండెంట్ ప్రకటించారు వారివద్ద నుండిఒకరైఫిల్‌ను స్వాధీనపరచుకున్నారు

వాయవ్యసరిహద్దు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవి పీపుల్స్‌పార్టీ కైవసం

న్యూఢిల్లీ, జూన్ 18 (యు ఎన్ ఐ)

వాయవ్య సరిహద్దు రాష్ట్రం అసెంబ్లీ స్పీకర్‌గా పీపుల్స్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ హనీఫ్ ఖాన్ నేడు ఎన్నికైనట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించినది.

నేనలకే అవామీ పార్టీ అభ్యర్థి తన అభ్యర్థిత్వాన్ని ఉప సంహరించుకోగా హనీఫ్ ఖాన్ పోటీ లేకుండా ఎన్నికైనారని రేడియో తెలిపినది.

రాష్ట్రంలో తోళ్ళపరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్, జూన్ 18

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తోళ్ళ పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పరచడానికి నిర్ణయించినది. ఇదిమార్కెటింగ్‌తో సహా తోళ్ళ పరిశ్రమకు సంబంధించిన అన్ని వ్యవహారాలను సమన్వయపరచి అభివృద్ధి సాధనకు కృషి చేసుంది.

తోళ్ళ పరిశ్రమ సలహా బోర్డు ఆరవ సమావేశంలో రాష్ట్ర గవర్నరు సలహాదారు హెచ్. సి. పరీక్ ప్రసంగిస్తూ పై సమాచారాన్ని వెల్లడి చేశారు.

బడ్జెట్‌లో ఈ కార్పొరేషన్ ఏర్పాటుకు తగు నిధులను కేటాయించుకున్నారాష్ట్రంలో తోళ్ళ పరిశ్రమ అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నందున ప్రభుత్వం ఇట్టి నిర్ణయాన్ని తీసుకున్నదని పరీక్ వివరించారు. మన దేశంలో పాదరక్షల మొదలయిన తోళ్ళ ఉత్పత్తులను ఎక్కువగా చేసేరాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్ పెద్దదయినా తోళ్ళకు పదను పెట్టడం తోలు సామగ్రులను ఉత్పత్తి చేయడంలో ఆంధ్ర ప్రదేశ్ ఇతర రాష్ట్రాలపై ఆధారపడవలసి వస్తున్నదని

(మిగతా 2వ పేజీలో)

11 సంవత్సరాల నుండి స్పృహ లేకుండా ఉన్న రోగి

హైదరాబాద్ జూన్ 18 (ఏ ఎన్.ఎన్)

పదకొండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో తలమీద బలమైన గాయాలు తగిలిన ఒకవ్యక్తి ఇప్పటికీ ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో అత్యవసర దశలో అలాగే ఉన్నాడు.

ఆస్పత్రిలో చికిత్స కోసం తల్లిదండ్రులు అయన వయసు 26 సంవత్సరాలు

తయనకు స్పృహ ఎప్పుడువస్తుందనే విషయంలో ఎవరూ ఏమీ చెప్పలేరని ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీ శాంతి నారాయణ్ మాథుర్ అన్నారు

అయనకు రోజువారీ చికిత్స జరుగుతూనే ఉన్నది, ప్రముఖన్యూరోసర్జన్ డాక్టర్ దయానందరావు ఈ రోగికి చికిత్స చేస్తున్నారు ఈ కేసు వైద్య చరిత్రలోనే అపూర్వమైనదని నిపుణులు చెప్పారు.

ఈ రోగి పేరు శ్రీ రామారావు అయన న్యాయవాదిగా పని చేసుందేవారు వివాహం జరిగిన కొత్తలో అయన స్కూటర్ మీద వస్తుండగా ఒక వాహనం వచ్చి అయనను ఢీ కొన్నది తలమీద బలమైన గాయాలు తగిలి శ్రీ రామారావు స్పృహ కోల్పోయారు వైద్యులు అయనకు చికిత్స ప్రారంభించారు

శ్రీ రామారావుకు ఇప్పటి వరకు మూడుసార్లు శస్త్రచికిత్స చేసారు

అయనకు పాలు, గ్లూకోజ్ ఆహారంగా ఇస్తున్నారు

అయనకు స్పృహ వస్తుందని అయన కుటుంబ సభ్యులు ప్రతిరోజు ఆశతో ఎదురుచూస్తున్నారు

పింఛన్ పెంచాలని రిటైర్డు ఐ. ఎ. యస్. అధికారుల విజ్ఞప్తి

అలహాబాద్, జూన్ 18 (యు ఎన్ ఐ)

ధరలు పెరిగిపోయినందున్నష్ట్యా తమ పింఛను పెంచాలనికోరుతూ కొందరు రిటైర్డు ఐ. ఏ ఏసీ. అధికారులు, ఇతర కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేడొక తీర్మానం చేశారు

మలబార్ ప్రాంతంలో భారీ వర్షాలు: ఒకరి మృతి

పిడుగుపాటువల్ల ముగ్గురికి గాయాలు: జలమయమైన ప్రాంతాల నుండి ప్రజల తరలింపు

కోజికోడ్ జూన్ 18 (యు ఎన్.ఐ)

తుపానుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీవర్షాలవల్ల మలబార్ ప్రాంతంలోని కన్నూర్, కోజికోడ్ జిల్లాలలో చెక్కు ప్రాంతాలు జలమయం కావడమే కాకుండా అనులకు కూడా విపరీతంగా నష్టంవాటిల్లినది

వెనాడులోని మీనవ్‌గాడి గ్రామంలోనున్న ఒక ఇలు కూలిపోయిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందినట్లు ఇక్కడికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది ఇక్కడికి సమీపానగల మాయాడ్ గ్రామంలో పిడుగుపాటువల్ల గాయపడ్డ ముగ్గురిని ఆస్పత్రిలో చేర్పించారు. పూలకడవు గ్రామంలో కూడా నిన్న పిడుగుపడినందువల్ల ఒక భవనం స్వల్పంగా ధ్వంసమైనది.

పల్లపు ప్రాంతాలన్నీ జలమయమైనందున అక్కడి ప్రజలను కోజికోడ్‌లోని వివిధ పాఠశాలలకు తరలించారు.

వెనుగాలులకు చేళ్ళతోపాటు చెట్లు కూడి విద్యుత్ సంబంధాలు పడ్డందున నిన్నటినుండి నేటి ఉదయం వరకుకూడా విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయంకలిగింది. తదనుగుణంగా సచివాలయం ఎదుట నేడు ఉదయం రెండు గంటలసేపు అత్యవసర దీపాలు వెలిగించారు.

సంభవించిపోయింది.

కొండచరియలు విరిగిపడినందున కోజికోడ్-వైనాడ్‌మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడినది.

కన్నూర్‌లో చెట్లుకూలినందున ఒక ప్రయివేటు బస్సు ధ్వంసమైంది. బదాగర క్వీలండి తీర ప్రాంతాలలో చెక్కుచోట్ల సముద్రపునీరు తీరం దాటివచ్చినది.

నేటి ఉదయం 8-30 గంటల వరకు గత 24 గంటల కాలంలో 87 పాయింట్ 2 మిలీమీటర్ల వర్షం కురిసినట్టు ఇక్కడ రికార్డు చేసారు.

కేరళ సెక్రటేరియట్ వద్ద వలెంటీర్ల సత్యాగ్రహం

త్రివేండ్రం, జూన్ 18 యుఎన్.ఐ)

కేరళలోఇచ్చి ఆహార ధాన్యాలకోటాను పెంచాలనీ ఆహారధాన్యాలను అక్రమంగా నిల్వ చేయడాన్ని బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ ఇ వలన కాంగ్రెస్ వలెంటీర్లు సమరు మూడువందల లమంగేరం ప్రభుత్వ సచివాలయం ఎదుట నేడు ఉదయం రెండు గంటలసేపు ఆందోళన చేపట్టారు.

ADMISSION NOTICE FOR
AUTOMOBILE ENGINEERING
The College offers excellent opportunity to qualify as an Automobile Engineer for employed, unemployed and Rotational Shift Candidates by post & in person, Admissions for Limited seats going on.
COURSES OFFERED :—
1. GRADUATESHIP IN AUTOMOBILE ENGINEERING (A.M.I.A.E) Studentship, Section 'A' & 'B'.
2. A.M.I.M.I. (India) (Diploma standard in Automobile Engineering), Part 'A', 'B' & 'C'.
The College of Engineers offers you an unique opportunity with ample facilities for practical training on Petrol/Diesel vehicles. Elaborate facilities for Practicals include modern Machine Tools such as Lathes, Drilling Machines and Painting, Fabrication, Arc and Gas Welding facilities.
NOTE: STUDENTS SHOULD NOTE THAT IN WHOLE OF ANDHRA PRADESH THIS COLLEGE IS THE ONLY APPROVED EXAMINATION CENTRE AND IS ALSO RECOGNIZED AND AFFILIATED TO THE INSTITUTION OF AUTOMOBILE ENGINEERS (INDIA) & THE INSTITUTE OF MOTOR INDUSTRY (INDIA).
ADMISSION QUALIFICATION :— SSC or HSC or PUC or BSc or Diploma Holders with any subjects. In special cases failed SSC students can also be admitted.
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLL
వివరమైన ప్రాస్పెక్టిసులు. రొక్కం రు 3/- లేదా మనియార్డరు ద్వారా రు:4/-
ఆఫీసువేళలు: ఉదయం 8-00 నుండి మధ్యాహ్నం 2-00 గంటలు సాయంత్రం 4-00 నుండి 8-00 గంటలు
THE COLLEGE OF ENGINEERS'
CHIKKADPALLY, HYDERABAD-50 0024

ఉపఖండంలో శాంతి నెలకొనకపోతే ఆసియా సుస్థిరతకే ప్రమాదం

కెనడా ప్రభుత్వ విందులో ఇందిర వివరణ

ఆటావా జూన్ 18 (యు.ఎన్.ఐ)

ఇండియా, బంగ్లాదేశ్ పాకిస్తాన్‌దేశాలు అనుమానాలు విడనాడి పరస్పరం మిత్రదేశాలుగా మసుగడ సాగించడం ప్రారంభించకపోతే ఆసియా సుస్థిరతకు శాంతికి భంగం వాటిల్లగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

కెనడా గవర్నర్ జనరల్ రోనాల్డ్ మిత్నర్ ప్రధాని ఇందిర గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ ఆమె అలా అన్నారు.

భారత ఉపఖండంలో మామూలు పరిస్థితులు నెలకొల్పడానికై ఇండియా గైకొంటున్న చర్యలను గూర్చి ఆమె వివరించారు. "పేద ఒప్పందం తుదుర్చుకున్నప్పుడు పాకిస్తాన్ అన్ని వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుతున్నదని అనిపించినది. అందువల్లనే 1971 యుద్ధంలో గెలిచిన పాక్ భూభాగాలన్నిటినీ భారతదేశం తిరిగి ఇచ్చివేసినది. శాంతి సాధనకు ఇతర చర్యలు కూడా గైకొనగలమనే భావించాము. పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను గుర్తించి ఉంటే యీ పాటికి యుద్ధఖైదీలు కూడా స్వదేశానికి తిరిగి వెళ్ళేవారే అని శ్రీమతి గాంధీ అన్నారు. ఇండియా బంగ్లాదేశ్‌లు సంయుక్తంగా పాకిస్తాన్‌తో చేసిన తాజా పతిపాదనలను గూర్చి కూడా ఆమె ప్రస్తావించారు.

భారతదేశంలో అభివృద్ధి పథకాలకు అమలును గూర్చి భారత-కెనడా దేశాల మధ్య సన్నిహిత సంబంధాలను గూర్చి కూడా ఆమె ప్రసావించారు.

27కోట్ల 21 లక్షల మేర స్వీడన్ సహాయం

న్యూఢిల్లీ జూన్ 18 (యు. ఎన్.ఐ.)

1973-74 సంవత్సరంలోనూ 1975-76 సంవత్సరంలోనూ భారతదేశంలో అభివృద్ధి కార్యక్రమాలకై 27కోట్ల 21 లక్షల రూపాయల మేరకు స్వీడన్ సహాయానికి సంబంధించి భారతదేశం స్వీడనమధ్య కుదిరిన ఒప్పందంపై నేడు స్టాక్‌హోమ్‌లో సంతకాలు జరిగినవి. ఈరెండుదేశాలమధ్య గత ఏప్రిల్‌నెలలో ఢిల్లీలోజరిగిన చర్చలవల్ల ఈ ఒప్పందం కుదిరినది.

1975-76 సంవత్సరంలో పాదారణ దిగుమతులకు ఈఒప్పందం కింద పదికోట్ల 58 లక్షల రూపాయలు యాభై ఏళ్ళలో తిరిగి చెల్లించవలసిన రుణరూపంలో కేటాయించారు. తొలి పది సంవత్సరాలు ఎట్టివడ్డీ చెల్లింత నవసరంలేదు. మిగతా సంవత్సరాలలోకూడా ఎట్టివడ్డీ చెల్లింత నవసరంలేదు కాని ఉత్పులకింద ముప్పావలా శాతం మినహాయించాలి.

మరి పది కోట్ల 58 లక్షల మొత్తం గ్రాంటుగా ఇస్తారు.

బోయింగ్ విమాన ప్రమాదంపై పైలట్‌కు కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 18 (యు ఎన్.ఐ

మే నెల చివరిలో ఢిల్లీలో ప్రమాదానికి గురైన బోయింగ్ విమానం కమాండర్ కెప్టెన్ జి. పి. బి. నాయర్ సాధ్యమైనంత త్వరలో న్యాయస్థానం ఎదుట హాజరు కావాలని ఈ ప్రమాదంపై విచారణ జరుపుతున్న న్యాయమూర్తి శ్రీ రాజేంద్రసింగ్ నేడు ఆదేశించారు.

శ్రీ నాయర్ ప్రస్తుతం మద్రాసులో చికిత్స పొందుతున్నారు. అస్వస్థతగా ఉన్నందువల్ల కోర్టులో హాజరుకావడానికి ఈ నెల 28 వరకు తనకు గడువు ఇవ్వాలని ఆయన న్యాయమూర్తిని అభ్యర్థించారు

ఈ వారంలో శ్రీ నాయర్ కోర్టులోహాజరు కాగలరేమో తెలుసుకోవాలని న్యాయమూర్తి శ్రీ సింగ్ శ్రీ నాయర్ తరపున న్యాయవాదిని కోరారు.

ఉస్మాన్‌షాహిలో లక్ష రూపాయల విలువచేసే ఆల్కహాల్ స్వాధీనం

హైదరాబాద్, జూన్ 18 (ఎఎన్ ఎన్.)

మొన్న రాత్రి ఉస్మాన్‌షాహిలోని ఒక గుడ్డంగిపై ఎక్సయిజ్ అధికారులు దాడిజరిపి లక్షరూపాయల విలువచేసే అల్కహాల్‌ను స్వాధీనం చేసుకొన్నారు దీనికి సంబంధించి ఒకరిని అరెస్టుచేసి, దర్యాప్తు సాగిస్తున్నారుపోలీసు సరఫరా కార్యక్రమం తూరిగా

పేదరికం పోగొట్టడానికి ఆదాయ పన్ను రద్దు

న్యూఢిల్లీ, జూన్ 18 (యు ఎన్ ఐ)

పేదరికం పోగొట్టడానికి ఆదాయపన్ను రద్దుచేయాలని కోరుతూ కేంద్రమంత్రి కె. సి. పంతకు ఇటీవల మెమొరాండం సమర్పించారు.

దీనికి ప్రతిగా తెలంగాణాలోని సమైక్యతావాదులు ఇప్పుడు పరస్పర సంతకాలతో ప్రకటనం తప్ప వేరేమార్గం లేదనీ అంతకంటే దిగిపోవడానికి వీలులేదని వాదిస్తున్నారు.

ఇది ఇలాఉండగా, చేర్పులువాదులసంస్థయైన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి పరిస్థితిని సమీక్షించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవడానికి ఈనెల 28వ తేదీన సమావేశం కానున్నది.

బీహార్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం రద్దు

పాట్నా జూన్ 18 (యు.ఎన్.ఐ)

బీహార్ అసెంబ్లీబడ్జెట్ సమావేశాలు నేటి నుండి పారంభంకావాలని నిర్దేశిస్తూ లోగడ జారీచేసిన ప్రకటనను గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే నిన్న రద్దుచేసారు

అసెంబ్లీబడ్జెట్ సమావేశాలు పక్షినెల 9వ తేదీన పారంభమవుతాయి.

ఈనెల 24వ తేదీన లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీలో విశ్వాసం పొందవలసినదిగా ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండేను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆదేశించినప్పట్నుండి బడ్జెట్ సమావేశాల ప్రకటనను రద్దుచేయవలసి వచ్చింది.

శాసనసభ సమావేశాలు 24 గంటల వ్యవధిలో పారంభంకావలసిఉండగా సమావేశాలను రద్దుచేయడం ఇదే మొదటిసారి

ఢాకా, కైరోలమధ్య దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీ, జూన్ 18 యు. ఎన్. ఐ)

ఢాకా, కైరోలలో దౌత్యకార్యాలయాలు నెలకొల్పాలని తలపెట్టి, బంగ్లాదేశ్‌లు నిర్ణయించినట్టు నేడుకైరోలోనూ, ఢాకాలోనూ ప్రకటించారు

ఈ కార్యాలయాల అధిపతులుగా ఉన్నత స్థాయి దౌత్య అధికారులను నియమించనున్నట్టు ఈ ప్రకటనలో తెలియజేసారు.

పంచాంగం

మంగళవారం, జూన్ 19

స్వస్తి శ్రీ చాంద్రమాన ప్రమాది నామసంవత్సర జ్యేష్ఠ కృష్ణ తదియ ఉదయం గం 9-13 నిం॥ వరకు తర్వాత చవితి ఉత్తరాషాఢ ఉదయం గం. 8-48 నిం॥ వరకు తర్వాత శ్రవణం వర్జ్యం మధ్యాహ్నం గం 1-13 నిం॥ నుండి గం 2-58 నిం॥ వరకు

ఉదయము క్షౌరంగ సంబంధ విషయములకు, గృహప్రవేశాదులు మార్పు అలంకారములకు సంబంధించిన విషయములకు, వ్యాపారస్థులకు వ్యాపార విషయములకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్పెక్యులేషన్‌కు శుభము

మధ్యాహ్న పాయం సమయములు ఏ కొత్త ప్రయత్నములకు శుభము కాదు వ్యాపారపు ఒప్పందములు, గృహములు భూములు కొనుగోలు చేయుట ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు. స్పెక్యులేషన్ వ్యాపారంగ సరిలుశుభప్రదములనీయవలెను

వ్యాపార రంగం:- వెండి బంగారములు. స్టాకులు: షేరు యదాతథముగా నుంటుంది. మూలధనం, మూలధనిగింజలు ధర హెచ్చును. పత్తి, జనపనార, ధర తగ్గును

ఆంధ్రభూమి

మంగళవారం 19, జూన్ 1973

సర్వజ్ఞుల ప్రత్యేక ప్రతిపత్తి

పరిపాలనా యంత్రాంగంలో అత్యున్నత స్థాయికి చెందిన ఆఫీసర్ల వర్గాలు యిటీవల కొంత గాలిదుమారం సృష్టించాయి:- పాలనా వృక్షానికి శాఖోపశాఖలున్నాయి:- ఐ. ఏ. ఎస్ శాఖ, "క్లాస్-1" ఆఫీసర్లు, ఆలిండియా సర్వీస్‌కు చెందిన ఇంజనీరింగ్‌శాఖలో అగ్రశ్రేణి అధికారులు, వైద్య, ఆరోగ్యశాఖల ఉద్యోగులు,- యిలా ఎందరో ఉన్నారు:- అందరిలోనూ ఎవరు గొప్పవారు. ఎవరికంటె ఎవరి హోదా గొప్పది:- దానిమీద తగాయిదా వచ్చింది:- ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను "జనరలిస్టు పరిపాలకులు" అంటారు:- అనగా "సర్వజ్ఞులు" అని తర్జుమా చేసుకోవచ్చును:- హోదాలో, వేతనాలలో, ప్రత్యేక సదుపాయాలలో- ప్రతిష్ఠలో,- అన్నిట్లోనూ "అగ్రతాంబూలం" ఐ ఏ.ఎస్. కులంవారిది:- వాళ్ళతో పోలిస్తే. తక్కిన వాళ్ళంతా "కులం తక్కువ"వాళ్ళే:- ఆ మధ్య వెలువడిన మూడవ వేతనాల సంఘం నివేదికలో, ఐ. ఏ ఎస్. ప్రత్యేక ప్రతిపత్తినీ, వేతనాలనూ మరింత హెచ్చిస్తూ ప్రతిపాదనలు పొదుపర్చారు:- ఐతే వేతనాలసంఘం సభ్యులలో కొందరు తమ అసమ్మతి పత్రాన్ని జోడించారు:- సైంటిస్టులూ, స్పెషలిస్టులూ, ఇంజనీరింగ్, వైద్యశాఖల "క్లాస్-1" అధికార్లూ, వీరందర్నీ కలిపి బాహుళ్యంగా "సాంకేతిక నిపుణులు" అని వ్యవహరించడం స్థిరపడింది:- సరే, సాంకేతిక నిపుణులను సైతం ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లతో సమానంగా చూసి, సమానవేతనాలూ, అలవెన్సులూ యిచ్చి, పరిపాలకులుగా నియమించాలనీ, సాంకేతిక శాఖలకూ, సంస్థలకూ, నిపుణులే అధినేతలుగా ఉండాలిగాని, సాంకేతిక పరిజ్ఞానం లేని ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లను సైంటిస్టులపైన, స్పెషలిస్టులపైన అధికారులుగా నియమించరాదనీ, అసమ్మతి పత్రంలో కొందరు సభ్యులు వేర్వేరుగా సూచించారు:- దాంతో గొడవ ప్రారంభమైంది:- ఐ. ఏ. ఎస్. హోదాలో, వాళ్లకుండే ప్రత్యేకతలలో ఏ ఒక్కటి కుదించే ప్రసక్తి ఉండకూడదని ఆ "కులం"పెద్దలు గట్టిగా చెప్పేశారు:- సాంకేతిక నిపుణులు తమతమ రంగాలలో ప్రతిభావంతులు కావచ్చునుగాని, వాళ్ళకు పరిపాలనా దక్షత లేదన్నారు:- అంచేత ప్రభుత్వ కార్యదర్శులు మొదలైన ఉన్నత పీఠాలమీద ఐ ఏ.ఎస్. కులంవారు మినహా మరెవరూ కూర్చోరాదన్నారు.

దానిమీద ఆలిండియా ఇంజనీరింగ్ సర్వీసెస్‌వారికీ, ఆరోగ్యశాఖ స్పెషలిస్టులకూ వొళ్లు మండింది:- తమకంటె పై మెట్టుమీద ఐ.ఏ ఎస్ వారు తిష్ఠించి. అన్ని ప్రత్యేకతలూ అనుభవించే పద్ధతిని వెంటనే రద్దు చెయ్యాలన్నారు:- ఐ.ఏ.ఎస్ వారి ఆధిక్యాన్ని యికనుండి సహించబోమన్నారు:- వాళ్లకున్న ప్రత్యేక సదుపాయాలన్నీ తమకూ యిచ్చి, అందర్నీ ఒకే స్థాయికి తీసుకురావాలి:- లేదా ఐ.ఏ.ఎస్. వారి ప్రత్యేకతల్ని కత్తిరించాలి:- అంతవరకూ తాము విశ్రమించబోమన్నారు:- ఐ. ఏ. ఎస్. వారి స్వార్థాన్నీ, భోగలాలసతనూ విమర్శించారు:- అవతల అనుపత్రులలో రోగుల కోసం, ఔషధాలకోసం, ఎయిర్‌కండిషనర్లు అవశ్యం కావలసినా నిరాకరించి ఒకొక్క సీనియర్ ఐ ఏ.ఎస్. అధికారికి ఆఫీసులోనూ, యిళ్ళలోనూ రెండేసి ఎయిర్‌కండిషనర్లు సరఫరా చేయడం నిజంగా దారుణం అన్నారు:- అధికారం తమ చేతుల్లో ఉందికనుక, సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికార్లు తమకు కావలసినవన్నీ తామే వడ్డించుకునే స్థితికి దిగజారారన్నారు:- హోదాల, ప్రత్యేక సదుపాయాల, గుత్తాధికారాల, వ్యవహారం త్వరలోనే తాడో పేడో తేలిపోవాలన్నారు

ఐ.సి.ఎస్. అనేది అలనాటి ఐ.సి.ఎస్. వ్యవస్థకు మక్కికి మక్కి అనుకరణగా సృష్టించిన సర్వీసులాఖ:- ఐ.సి ఎస్. స్థానంలో ఐ. ఏ. ఎస్. వచ్చింది:- ఐ. సి. ఎస్. వారికి ఉన్నన్ని ప్రత్యేక హక్కులూ, సదుపాయాలూ లేకపోయినా, వేతనం కూడా కొంచెం తక్కువే అయినా ఐ ఏ ఎస్ శాఖను ప్రత్యేకంగా అందల మెక్కించాలనే భావం మన పాలకులలో యింకా బలీయంగా ఉంది:- ఐ.ఏ.ఎస్.కు అలనాటి బ్రిటిష్‌వారు విలక్షణమైన హోదానిచ్చి, వాళ్లకు సర్వజ్ఞత్వాన్ని ఆపాదించారు:- వాళ్లకు వారసులు ఐ.ఏ.ఎస్. వారు కనుక వాళ్ళుకూడా సర్వజ్ఞులేనని పాలకుల నమ్మకం:- అంచేత వ్యవసాయశాస్త్ర ప్రయోగాలకు సంబంధించిన సంస్థలకూ అతడే అధిపతి:- ఉక్కు ఫ్యాక్టరీని అతడే నడిపించాలి. యూనివర్సిటీ వైస్-చాన్సలర్‌గా అతడే వ్యవహరించాలి:- ఎరువుల ఫ్యాక్టరీకీ, మందుల ఫ్యాక్టరీకీ, వంతాయతోట వేదాంత కళాశాల- అన్నింటికీ అతడే అనుశాసకుడు:- ఎంచేతంటే అతడు సర్వజ్ఞుడు:- సాంకేతిక విషయాలు తెలియకపోయినా సాంకేతిక నిపుణులమీద పెత్తనం చెలాయించి, పనులు పురమాయిస్తాడు.

ఎంచేతంటే, సైంటిస్టుకు పరిపాలనా దక్షత తెలియదని తుంటిసాకు చెపుతారు:- పనులు జరిపించడానికి నాయకత్వం వహించే శక్తి వాళ్లకు లేదట:- తమ సైన్సు శాఖలో అఖండులైనా, ఎన్నింటినో సమన్వయించి, పరిపాలన రూల్సూ మెళకువలూ తెలుసుకుని వ్యవహరించలేరట:- అంచేత ప్రభుత్వశాఖల— సాంకేతికశాఖల— కార్యదర్శులుగా ఐ.సి.ఎస్. లేదా ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లు మాత్రమే ఉండాలట:- ఉదాహరణకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శిగా వైద్య, ఆరోగ్య శాస్త్రాల నిపుణుడు ఉండాలా? విషయం గురించి సాదామనిషి పరిజ్ఞానం మినహా ప్రత్యేక శిక్షణ లేని ఐ.ఏ.ఎస్. అధికారి ఉండాలా? ఆరోగ్యశాఖ కార్యక్రమాల్ని అమలుజరిపే వారందరూ నిపుణులు:- వాళ్ల అవసరాలూ, శాఖ అవసరాలూ, వాళ్ల కెక్కువ తెలుస్తాయా, జనరల్ పరిపాలకులకా?- సైంటిస్టు జిల్లా కలెక్టరుగా పనికిరాదంటే అర్థం చేసుకోవచ్చును:- ఉక్కు ఫ్యాక్టరీనీ, ఔషధాల ఫ్యాక్టరీనీ, ఇంజనీరూ, సైంటిస్టూ నిర్వహించాలా, మామూలు బి ఏ, లేదా ఎం. ఏ. చదివి ప్రపంచజ్ఞానానికీ, సాహిత్యానికీ,-పోనీ అర్థశాస్త్రానికీ సంబంధించిన నాలుగు విషయాలు ముక్కున పెట్టుకుని పరీక్ష వ్రాసి ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌గా తయారైన వ్యక్తి నిర్వహించాలా? సైంటిస్టు జనంత మాత్రాన మేనేజిమెంటు ప్రతిభ ఉండదని ఎందుకు భావించాలి?- నిజానికి దేశభవితవ్యం సాంకేతిక నిపుణులమీదనే హెచ్చుగా ఆధారపడి ఉంది:- అంచేత సైంటిస్టులకూ, ఇంజనీర్లకూ, వైద్యం స్పెషలిస్టులకూ, "క్లాస్-1" స్థాయిలో ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లతో సమానమైన హోదా, వేతనాలు. యిచ్చి, అందర్నీ ఒకే రకంగా చూడాలిగాని, వ్యత్యాసాలుండరాదు:- తగాయిదా యింకా ముదిరిపోయి అవాంఛనీయ పరిణామాలు రాకిపూర్వమే కేంద్రం మేల్కొని సర్వీస్ నియమావళి సంస్కరించి, సాంకేతిక నిపుణుల్ని గౌరవించాలి.

ఇజ్రాయిల్ ప్రధాని పదవికి తిరిగి గోల్డామీర్ నోటి

టెల్‌అవీవ్, జూన్ 18 (ఎ.పి.)

వచ్చే అక్టోబర్ మాసంలో తిరిగి పోటీ చేయడానికి నిర్ణయించినట్టు ఇజ్రాయిల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ నిన్న అధికారికంగా పకటించారు.

ప్రధాని పదవికి మరో అభ్యర్థిని ఎంపిక చేయడానికైనా సభ్యులను సంతోషపెట్టించి నప్పటికీ పలితం కనిపించకపోగా తాను ఈ నిర్ణయానికి రావలసివచ్చినదని 76 సంవత్సరాల గోల్డామీర్ అన్నారు.

విశాఖకు గోదావరి జలాల తరలింపు పథకం వాయిదా వేయరాదు

కె ఎల్ రావుకు తెన్నేటి అభ్యర్థన

ఆంధ్రభూమి విలేకరి

విశాఖపట్టణం జూన్ 18

గోదావరిజలాలను విశాఖకు తరలించే పథకాన్ని వాయిదా వేయాలని కేంద్రం సూచించినట్టు వెలువడిన వార్తలపట్ల రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం దిగ్భ్రాంతి పకటించారు.

కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు శ్రీ విశ్వనాథం ఒక తంతి వార్త పంపుతూ రాష్ట్ర ప్రభుత్వం గోదావరిజలాలను విశాఖకు తరలించే పథకాన్ని వెంటనే చేపట్టాలని కేంద్రం సలహా ఇవ్వాలని విశాఖ ఉక్కు కర్మాగార పరిశ్రమకు రవాణాపూరితమయేవరకు పై పథకాన్ని వాయిదా వేయాలనటం సమంజసం కాదని ఉక్కు కార్మాగారాన్ని ఏ రీతిలో నిర్మించినప్పటికీ దానికి అవసరమైన నీరు విశాఖలో లభించదనీ అందువల్ల పై పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలనీ కోరారు.

ధర్మారంలో ఎలక్ట్రిక్ స్విచ్‌ల ఫ్యాక్టరీకి రేపు ప్రారంభోత్సవం

హైదరాబాద్ జూన్ 18 (ఏ.ఎన్.ఎస్)

వరంగల్ జిల్లాలోని ధర్మారం గ్రామం దగ్గర స్థాపించిన ఎలక్ట్రిక్ మెయిన్‌స్విచ్‌ల తయారీ ఫ్యాక్టరీకి గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్.సి. సరీన్ ఈనెల 20న లాంఛనప్రాయంగా శంకుస్థాపనోత్సవం చేస్తారు. ఈ ఫ్యాక్టరీలో తయారయ్యే ఎలక్ట్రికల్ స్విచ్‌లను విదేశాలకు ఎగుమతి చేస్తారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్‌కు ప్రతి ఏటా 80లక్షల రూపాయల విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది.

ఒక ప్రైవేట్ పార్టీ ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ కలసి 12లక్షల మూలధనంతో ఈ ఫ్యాక్టరీని నెలకొల్పాయి.

ఈ ఫ్యాక్టరీలో తొలి ప్రయత్నంగా స్విచ్‌లను తయారుచేసి కువాయిట్, ఇరాన్ అరబ్ దేశాలకు ఎగుమతి చేస్తారు. స్విచ్‌లను అమర్చడం కొరకు శిక్షణ పొందిన 60 మంది స్థానిక కార్మికులను ఈ ఫ్యాక్టరీలో నియమించారు. ఈ ఫ్యాక్టరీ స్థాపన వల్ల ఈ ప్రాంతంలో దీనికి అనుబంధంగా మరికొన్ని పరిశ్రమలు స్థాపించడానికి అవకాశం ఉన్నది

ఎలక్ట్రిక్ స్విచ్‌లను విదేశాలకు ఎగుమతి చేయడానికి రాష్ట్రంలో ఇటువంటి ఫ్యాక్టరీని స్థాపించడం ఇదే ప్రథమమనీ ఎగుమతులకు సంబంధించిన ఆర్డరును ఈ ఫ్యాక్టరీ అప్పుడే స్వీకరించినదని ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సి. మాధవ రెడ్డి తెలియజేశారు.

జెల్లిగ్రామంలో సహకార వ్యవసాయక్షేత్రాల అభివృద్ధి పథకం

హరిజనాభివృద్ధికి జరుగుతున్న కృషిపై ఉల్లాసకలెక్టర్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 18

నరసంపేట తాలూకా జెల్లిగ్రామంలో సహకార వ్యవసాయ క్షేత్రాలకు గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్ రేపు పారంభోత్సవం చేస్తారు.

వరంగల్ జిల్లాలో ఇంతవరకు 14 సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల హరిజనులకు చెందుకోయజాతివారికి పయోజనం చేకూరుతుంది. ఈ 14 సంఘాలలోను కలసి 12 వందల మంది సభ్యులు ఉన్నారు. 8821 ఎకరాల పదేళ్లాన్ని సహకారవ్యవసాయ రంగంలో సాగులోకి తీసుకువచ్చినట్టు జిల్లా కలక్టర్ శ్రీ కె. మాధవరావు హైదరాబాదునుండి యీ క్షేత్రాలను చూడవెళ్లిన పత్రికాప్రతినిధులకు చెప్పారు. ఈ సహకార క్షేత్రాల అభివృద్ధి జరుగుతున్న కృషిని ఆయన వివరించారు.

సరీన్ కార్యక్రమం

గవర్నరు సలహాదారు శ్రీ సరీన్ రెండు రోజుల వరంగల్లు పర్యటనలో దిగువకార్యక్రమాలలో కూడా పాల్గొంటారు.

జూన్ 19న వరంగల్లులో మంచినీటి సరఫరా పద్ధతిని తనిఖీచేస్తారు. ఆ నగరంలో నీటి సరఫరా సమస్యనుగూర్చి అధికారులు అనధికారులతో చర్చలు జరుపుతారు.

హన్మకొండ-వరంగల్లుకుమధ్య రోడ్డు నిర్మాణానికి పారంభోత్సవం జేసిన తర్వాత గిరిజన యువకులకు అటోరిక్షాలను పంపిణీచేస్తారు. కొత్తగూడెంలో గిరిజన సహకార గిడ్డంగి నిర్మాణానికి శంకుస్థాపనచేస్తారు. గిరిజనులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీచేస్తారు. వరంగల్‌లో సర్క్యూట్ హౌస్‌కు పారంభోత్సవం నిస్తారు.

జూన్ 20న హన్మకొండ బ్లాకులో సేద్యపు నీటిబావుల నిర్మాణం చేసిన తర్వాత రైతులకు విద్యుచ్ఛక్తి మోటార్లు అయిల్ ఇంజనులను పంపిణీ చేస్తారు.

ఎలకుర్తి హవేలీలో మత్స్య కేంద్రానికి పారంభోత్సవం చేస్తారు. ఆతర్వాత విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీకి పారంభోత్సవం చేస్తారు. కార్పన్ డెఆక్సయిడ్ ప్లాంటుకు శంకుస్థాపన చేస్తారు.

ఆరోజు మధ్యాహ్నం రామప్పలో వరంగల్లు నల్లగొండ ఖమ్మం, మెదక్ జిల్లా కలెక్టర్ల సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

సాయంత్రం కాజీపేటలోని విద్యావంతులైన నిరుద్యోగులకు బ్యాంకు రుణాలను పంపిణీ చేస్తారు. తర్వాత అర్బన్‌పార్కులో హరిజన గృహనిర్మాణానికి పారంభోత్సవం చేస్తారు. సేడియం మైదానంలో యువజన క్రీడల విద్యాకళాశాల హాస్టల్‌కు ప్రారంభోత్సవం చేసిన తర్వాత సాయంత్రం హైదరాబాదు వెళ్ళేముందు పత్రికాప్రతినిధులను కలుసుకుంటారు.

తోళ్ళ పరిశ్రమ

(15 పేజీ తరువాయి)

సరీన్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో సాలీనా 25 లక్షల ఆవు తోళ్ళు పది లక్షల గేదెలు, దున్నపోతుల తోళ్ళు, 40 లక్షల మేకలు, గొర్రెల తోళ్ళు లభిస్తాయని పినిలో 50 శాతం పొరుగు రాష్ట్రాలకు పదును పెట్టడానికి పంపుతారని, పాదరక్షలు మొదలగుతయారీ సామగ్రిని దిగుమతి చేసుకుంటారనీ ఇందువల్ల సాలీనా పది కోట్ల రూపాయల నష్టం కలుగుతున్నదని సరీన్ తెలిపారు

రాష్ట్రంలో 20 లక్షల మంది కర్మకార పరిశ్రమలో ఉన్నారని ప్రభుత్వం ఏర్పరచిన కార్పొరేషన్‌వల్ల 10 వేల మందికి ఉపాధి లభించగలదని ఆయన అన్నారు

అంతర్గామ్ జవుళిమిల్లు కార్మికుల నిరాహారదీక్ష విరమణ

కరీంనగర్, జూన్ 18

కేంద్రకార్మిక పునరావాసశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. వెంకటస్వామి జోక్యం కల్పించుకోవడంవల్ల అంతర్గామ్ జవుళిమిల్లుల కార్మికులు తమ నిరాహారదీక్షను విరమించారు.

ఈనెల 21న హైదరాబాద్‌లో శ్రీ జి. వెంకటస్వామి సమక్షాన సిబ్బంది కోర్కెలు పరిష్కరించబడుతాయని జిల్లా కలెక్టర్ శ్రీ వి.కె శ్రీనివాసన్ కార్మిక సంఘానికి ఒకలేఖలో హామీఇచ్చినట్టు సంఘం అధ్యక్షుడు శాసనసభ్యుడు శ్రీ జి. ఈశ్వర్, ప్రధానకార్యదర్శి ఎ. రఘురాములు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

మిలుకార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 9నుండి శ్రీ సి.హెచ్. వారాయణరావు శ్రీమతి పరదేశమ నిరాహారదీక్షను పారంభించి 17న విరమించారు.

కరీంనగర్ జిల్లాలోని అంతర్గామ్ జవుళిమిలుల యాజమాన్యం కార్మికుల కోర్కెలను తీర్చకపోవడాన్ని డి. బి. ఆర్. మిల్లుల కామ్‌గార్ సంఘం కార్యవర్గం తీవ్రంగా ఖండించింది.

అంతర్గామ్ మిలుల యాజమాన్యం కార్మికులకు కాజ్యుల్ సెలవులను ఓవర్ టైమ్ అలవెన్సును మహిళలకు ప్రసూతి సెలవులను ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని ప్రకటనలో పేర్కొన్నారు.

మైనారిటీల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం రక్షించడం లేదట

ముస్లింలీగ్ నూతన అధ్యక్షుడు సులేమాన్ సేఠ్ ఆరోపణ

కొచ్చిన్, జూన్ 18 (యు.ఎన్.ఐ)

భారతదేశంలో కాంగ్రెస్ పరిపాలన రాజ్యాంగరీత్యా మైనారిటీలకులభించవలసిన హక్కులను అణగార్చివేస్తున్నదని ముస్లిం లీగ్ నూతన అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ హజీజ్ అహింసులేమాన్ సేఠ్ ఆరోపించారు.

అలీగఢ్ విశ్వవిద్యాలయాన్ని మైనారిటీల విశ్వవిద్యాలయంగా పరిగణించాలని రాజ్యాంగంలో సరియైన వివరణలు చేసే తప్పు ఉత్తర ప్రదేశ్ ఎన్నికలలో ముస్లిం లీగ్ కాంగ్రెస్‌కుమద్దతు ఇవ్వకోరదని యన అన్నారు.

భారతదేశంలోని ఏకైకమైనారిటీవర్గ రాజకీయపక్షంగా ముస్లింలీగ్ పరిగణన పొందుతున్నదనీ ఉత్తర పాంతంలో ముస్లిములు దేశ విభజన సమయంలో తొందరపడి ముస్లింలీగ్‌ను వదలి కాంగ్రెసులో చేరినందుకు ఇప్పుడు చింతిస్తున్నారనీ శ్రీ సేఠ్ అన్నారు.

పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లవల్ల ముస్లింలీగ్ వెలిరిపోయి యు.ఎన్.ఐ ప్రతినిధి అడిగిన పలు ప్రశ్నలకు శ్రీ సేఠ్ జవాబిస్తూ పాకిస్తాన్‌గాని బంగ్లాదేశ్‌గాని ఇస్లామ్ ప్రయోజనాలను సంరక్షించడంలేదనీ భారతీయ ముస్లిములు పాకిస్తాన్‌ను రెండవ మాతృభూమిగా భావిస్తున్నారనడం భారతీయ ముస్లింలనుఅవమానించడమేననీ అన్నారు.

"మేం భారతీయులం భారత దేశం మా మాతృభూమి మేము ఇక్కడే జీవిస్తాం ఇక్కడే మరణిస్తాం" అన్నారాయన.

పాకిస్తాన్‌లో హిందువులపరిస్థితి కన్నా భారతదేశంలోని ముస్లిముల పరిస్థితి అధ్వానంగా ఉన్నదని మీరు భావిస్తున్నారా అని విలేకరి అడుగగా శ్రీ సేఠ్ జవాబిస్తూ "మేము భారత పాకిస్తాన్‌లలోని పరిస్థితులను పోల్చి చూడాలను కోవడం లేదు భారత ప్రభుత్వం మతరహిత ప్రజాస్వామ్యమని చెప్పుకుంటున్నది. కాని ఈ ప్రజాస్వామ్యంలో మాహక్కులకు రక్షణ లభించడం లేదనే మిగతా ప్రజలతో మాకు సమానమైన ఆదరణ లభించడం లేదని మాతం మేము అంటున్నాం. ముస్లింలీగ్ జాతీయ భావన గల పార్టీ చైనా పాకిస్తాన్‌లతో యుద్ధం సంభవించినప్పుడు మేము భారత ప్రభుత్వానికి అండగా నిలిచాం. జాతీయ సమస్యలపై ఇతర పార్టీలతో సహకరించాం. పశ్చిమబెంగాల్‌లోనూ కేరళలోనూ మిశ్రమ మంత్రివర్గాలను ఏర్పాటు చేశాం" అన్నారాయన

దేశంలో హిందువులకు, ముస్లిములకూ క్రైస్తవులకూ సిక్కులకూ హరిజనులకూ సమానమైన అవకాశాలు లభింపజేసినట్లయితే జాతీయ సమస్యలో అందరూ సమైక్యం కాగలుగుతారు. మత రహిత రాజ్యాంగం అంటే మత వివక్షలో అవసరం లేకుండా అందరికీ ఒకే సివిల్ కోడ్ ఉండాలనడాన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తాం వివిధ మతస్థులూ పరస్పరం ఇతర మతస్థుల ఆదర్శాలనూ ఆచారాలనూ గౌరవించిన పక్షంలో సమస్యలే ఉండవు అన్నారాయన.

భారతదేశానికి అనుకూలించే పద్ధతుల్లో సోషలిజం సాధనకు కృషి చేయడాన్ని మేము సమర్థిస్తామని. సోషలిజం సాధనకై పెనుగుతున్న వారిని కిందకు పడదోయడం కాక కిందనున్న వారిని పైకి తీసుకొని రావడం కార్యక్రమంగా ఉండాలనీ శ్రీ సేఠ్ అన్నారు

జనవాక్యం

బావుల సబ్సిడీ వసూళ్లు నిలిపివేయాలి

ఆర్యా

పంచాయతీరాజ్ డిపార్టుమెంటు ద్వారా ప్రజలకు వ్యవసాయోత్పత్తి చేయడంకుగాను బావుల తవ్వకమునకుగాను పంచాయితీ సమితులద్వారా రైతులకు రెండు వేలకు మించకుండా డబ్బును మంజూరుచేస్తూ ఈ డబ్బు హామీక తూతనాల ద్వారా రైతులు ఉండబడే భూమి విలువలు చేరగా ఋణం ఇచ్చారు. అయితే అప్పుడు ఈడబ్బు సబ్సిడీ అనుకుని వాగ్దానం లేని సబ్సిడీ కిందనే ఇచ్చారు. ప్రభుత్వంవారు 1965-66-67 సంవత్సరాలలో ఈవిధంగా రైతులకు కొన్నివేల రూపాయలు సబ్సిడీ బావుల కింద మంజూరు చేశారు ఇదేవిధముగా అన్ని జిల్లాలలోనూ ఇవ్వబడ్డాయి. సబ్సిడీ ఇస్తారుకదా అని సంతోషంతో కొంతమంది రైతులు అధికధనం వెచ్చించి కూడా బావులు త్రవ్వినారు. ఇందులోకొంత మందికి లాభం కలుగుటకు వీలవ.

కాని ప్రభుత్వంవారు ఇంతవరకుసబ్సిడీ మాత్రం చేయలేదు. భూతనఖాల ద్వారా పంచాయితీ సమితి డబ్బు ఇచ్చి ఇప్పుడు ఋణాలు వసూలు చేస్తున్నారు. దాదాపు ఇచ్చిన డబ్బు వసూలుచేసుకున్నారు. కాని ఇన్నేళ్లయినా 'డబ్బు' మాత్రం చేయకుండా ఉండడం సబబుగా లేదు. ఇప్పుడైనా ఈ డబ్బు మాఫీచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ముఖ్యంగా శ్రీ హెచ్.సి. సరీన్‌గారు ప్రత్యేక శ్రద్ధగైకొనాలని మనవి.

వి. సాంబశివరావు,
గుండేడు. సర్పంచ్.

* * *

ప్రభుత్వం మేల్కొనాలి!

ఆర్యా

ప్రస్తుత ప్రభుత్వపు హయాంలో ఒక చెప్పు చూరు కిందనే జీవితాలను భారంగా నెట్టుకొస్తున్న పేదలకు ఇక మనుగుందు బాణ రక్షణకు కూడా అవకాశం లేదని మొన్నటి మిల్కాపురం ఉసు సంఘటన చెప్పకనే చెప్పింది. సాయుధులైన వ్యక్తులు జరిపిన సి. ఐ. ఉసును అపి ప్రయోజకులను మరియు పోలీసు ఇన్‌స్పెక్టర్‌ను సత్తితో పొడవని దొపిడి లేకపోతే ఆ సాయుధ వ్యక్తుల వెనుక ఏదో గొప్పమతా ఉందని ఊహించుకోవచ్చు నేడు ప్రయోజకులను దోచిన ఈ వ్యక్తులు ఇతర సంస్థలను దోచరన్న నమ్మకం ఏమిటి? ముఖ్యంగా గ్రామాలలో ఎక్కువ ఇన్ స్పెక్టర్లు రెవిన్యూ అధికారులు పెద్ద మొత్తాల డబ్బులతో సంచరిస్తూ ఉంటారు కనుక ప్రభుత్వం ప్రజలకూ, అధికారులకూ రక్షణ కల్పిస్తూ పెద్దంగుల పద్ధతిలో అత్యధిక శ్రద్ధను "నేర్పు"ను చూపెట్టాలని కోరుతున్నాను.

యస్. రాంబాబు
హుజూరాబాద్

ఎన్నికల వ్యయాన్ని తగ్గించడానికి అఖిల పక్ష సమాలోచనలు

కమిటీ ఏర్పాటుకై అవినీతి నిరోధకసదస్సు అభ్యర్థన

లుథియానా, జూన్ 18 (యు.ఎన్.ఐ)

అవినీతిని ఎదుర్కొనడంద్వారా నైతిక సమాజాల అభ్యున్నతికి కృషిచేయడానికి అంతర్జాతీయసహకారాలని పంజాబ్ అవినీతి నిరోధక, నిర్మూలన సదస్సు అన్ని రాజకీయపార్టీలకు విజ్ఞప్తి చేసింది.

ఈ సదస్సును ఏ పార్టీతను పమేయంలేని సమాజసంక్షేమ సంస్థలు చేసింది.

దేశంలో ఈనాడు అమలులోఉన్న ఎన్నికల విధానం అత్యధికవ్యయంతో కూడుకున్న వ్యవహారంగా తయారైనదని అవినీతికి మూలంగాఉందని సదస్సు ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

ఎన్నికల వ్యయాన్ని తగ్గించడానికి మార్గాలలోచించి ప్రభుత్వానికి తగుసూచనలుచేసే నిమిత్తం అఖిలపక్ష కమిటిని ఏర్పాటుచేయాలని తీర్మానం కోరినది.

పన్నుల ఎగవేతను నిరోధించడానికి పన్నులవిధింపు పద్ధతులను సరళం చేయాలనికూడా తీర్మానంద్వారా సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

భారత సహకారంతో బంగ్లాదేశ్‌లో రైలు వంతెన పునర్నిర్మాణం

ధాకా జూన్ 18 (యు.ఎన్.ఐ.)

మేఘ్నానదిపై భారత సహకారంతో పునర్నిర్మిస్తున్న 'బెరబ్' రైలు వంతెన పై నుండి సెప్టెంబర్‌లో రాకపోకలు పారంభమవుతాయి.

చిటగాంగ్-ధాకాలమధ్య రవాణాకు కీలకస్థానంగా ఉన్న ఈ వంతెనను బంగ్లాదేశ్ విమోచనోద్యమ సందర్భంలో పాక్ మూకలు ధ్వంసం చేసిన విషయం పాఠకులకు విదితమే.

మేఘ్నానదిపై నిర్మించదలచిన మరో వంతెన తాలూకు చిట్టచివరి సర్వేకోసమై ఈపాన్ నిపుణుల బృందం ఈనెల 8న బంగ్లాదేశ్ వస్తుందని సమాచారశాఖ మంత్రి మనూర్ అలీ ఇటీవల పార్లమెంటులో పకటించారు.

వంతెన నిర్మాణానికి ఈ బృందం నాలుగు ప్రదేశాలను సూచించినది. ఈ బృందం తన నివేదిక సమర్పించిన వెంటనే పీటిలో ఒక స్థలాన్ని ఎంపిక చేస్తారు.

రానున్న ఆరుమాసాల కాలంలో ఈ నివేదిక అందవచ్చునని భావిస్తున్నారు.

ఈనెల 20న విద్యార్థి యువజన సంఘాల సంయుక్త సమావేశం

హైదరాబాద్, జూన్ 18

అధిక ధరలు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా పోరాటం సాగించడానికి మార్గాలు ఆలోచించేందుకుగాను జంట నగరాలకు చెందిన వివిధ విద్యార్థి యువజన సంఘాల సమావేశం ఈనెల 20న సాయంత్రం 4 గంటలకు నాంపల్లి స్టేషన్‌రోడ్‌లోగల న్యూమైసూర్ కెఫేలో జరుగగలదని సమాజవాది యువజనసమితి కన్వీనరు శ్రీ పి.ముత్యాలరావు తెలియజేసారు. అందరూ పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఫక్రుద్దీన్‌తో అమెరికా రాయబారి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 18

స్వదేశానికి వెళ్ళేముందు అమెరికా రాయబారి శ్రీ డి. పి. మొయినిహాన్ నేడు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్‌ను కలుసుకుని అరగంటసేపు చర్చలు జరిపారు. ఇది విదేశాలలో సమావేశం.

బలాబలాలు తెల్సుకోడానికి కేదార్ పాండే అనుకూల ప్రతికూలవర్గాల సన్నాహాలు

పాట్నా జూన్ 18 (పిటిఐ యుఎన్ఐ)

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండేకు మెజారిటీ ఉన్నదీలేనిదీ తెలుసుకోడానికి ఈనెల 24న కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ సమ

ఇందిరా కాంగ్రెస్‌కు 'బి-టీమ్' జనసంఘ్: మధోక్ వ్యాఖ్య

వారణాసి జూన్ 18 (యు.ఎన్.ఐ)

భారతీయ జనసంఘం "ఇందిరా కాంగ్రెస్"కు "బి-టీమ్" వంటిదని లోక్ తాంత్రిక్ సమితి నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ మొన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

మాజీ జనసంఘ అధ్యక్షుడు తన నూతన పార్టీ ప్రచార కార్యక్రమంపై దేశ పర్యటన ప్రారంభించారు.

సోషలిస్టు పంథా అనుసరిస్తున్న జనసంఘం నాయకులకు అయిన కాంగ్రెస్‌లో చేరమని సలహా ఇచ్చారు.

ఆర్. ఎస్. ఎస్ జనసంఘ్‌కు వలంటీర్ సంస్థ అనీ కూడా జనసంఘ మాజీ నాయకుడు ఆరోపించారు.

కలకత్తా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో బెంగాలీలో ప్రసంగం

కలకత్తా, జూన్ 18 (యు.ఎన్.ఐ)

గత 36 సంవత్సరాల కాలంలో ప్రప్రథమంగా నిన్న కలకత్తా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ ప్రసంగం బెంగాలీలో జరిగింది.

ప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు జాతీయ స్థాయి ప్రొఫెసర్ శ్రీ సత్యేన్‌బోస్ ఈ ఉత్సవానికి ముఖ్యతిథిగా విచ్చేసి బెంగాలీలో ప్రసరించారు.

భారతదేశంలో అతిపురాతన విశ్వవిద్యాలయంగా 1957లో స్థాపితమైన కలకత్తా విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవ ప్రసంగం బెంగాలీభాషలో జరగటం ఇది రెండవ సారి.

మొదటిసారి 1957లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వైస్‌ఛాన్సెలర్‌గా ఉన్న కాలంలో రవీంద్రనాథ్‌ఠాకూర్ ఈ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో బెంగాలీలో ప్రసంగించారు.

పాక్ వ్యవహారాలలో విదేశీజోక్యం లేదని భుట్టో వాదన

కరాచి, జూన్ 18 (యు.ఎన్.ఐ.)

పాకిస్తాన్ వ్యవహారాలలో విదేశాలు జోక్యం చేసుకుంటున్నాయన్న ప్రకటనలను పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో ఖండించారు.

తమ విదేశ విధానంలో ఇతర దేశాలు జోక్యం చేసుకోవడానికి ఏ మాత్రం అవకాశం లేదని ఆయన ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

ఎనభై ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్నదని, జాతీయ అంతర్జాతీయ సమస్యల సన్నిధిని పంచాయితీల ద్వారా పరిష్కరించుకోవాలని భావిస్తున్నానని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ సమైక్యతను విచ్ఛిన్నం చేయడానికి విదేశీసహాయానికై కొందరు యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఆఫ్ఘనిస్తాన్ ప్రణాళిక సలహాదారుగా భారతీయునినియామకం

కాబూల్, జూన్ 18 (యుఎన్ఐ)

భారతీయ నిపుణుడు వెంకట నారాయణ్‌ను ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం ప్రణాళిక సలహాదారుగా నియమించినది. శ్రీ నారాయణ పదవీ బాధ్యతలలో చేరి కొద్దిరోజులయినది.

ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం ఇరిగేషన్ శాఖకు ప్లానింగ్ వ్యవహారాలలో తోడ్పడటానికి దాదాపు ఇరువదిమంది నిపుణుల బృందాన్ని పంపడానికి భారతదేశంఅంగీకరించినది. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో భారతదేశానికి గల విశేషానుభవాన్ని ఆఫ్ఘనిస్తాన్ వినియోగించుకొనదలచుకున్నది.

ఆఫ్ఘనిస్తాన్‌లో బావదాల తయారీ పరిశ్రమ అభివృద్ధికి కూడా భారత ప్రభుత్వం అంగీకరించినది.

కన్హైగావ్‌లో బావిలో దిగి విద్యుదాఘాతానికి గురియై 7గురి మృతి

పూనా, జూన్ 18 (యుఎన్ఐ)

నిన్న అహ్మద్‌నగర్ జిల్లాలోని కన్హైగావ్‌లో 40 అడుగుల లోతున్న బావిలోనికి దిగిన 7గురు వ్యవసాయదారులు విద్యుదాఘాతానికి గురియై మరణించారు.

26 ఏళ్ళ వయస్సుగల వసంత్‌గోకుల్ బావిలో నీటిలో మునిగి ఉన్న ఎలక్ట్రిక్ మోటారు బాల్యను శుభ్రం చేయడానికై బావిలోనికి దిగి ఎంతకూ పైకి రాకపోగా అతనిని పైకితీసుకురావాలనే ప్రయత్నంలో బావిలో దిగిన అతని సోదరుడు మరో ఐదుగురు కూడా విద్యుదాఘాతానికిగురియై మరణించారు.

వార్నర్‌హిందుస్తాన్ ఉద్యోగుల సంఘం సమావేశం

హైదరాబాద్, జూన్ 18

ఉప్పల్‌లోకల వార్నర్ హిందుస్తాన్ లిమిటెడ్ సమీపంలోకల సమ్మె శిబిరంలో సిబ్బంది సంఘం సర్వసభ్య సమావేశం 19వ తేదీ ఉదయం 8 గంటలకు జరుగుతుందని సంఘం ప్రధాన కార్యదర్శి పీర్ ఇక్బర్‌అలీ తెలియచేస్తున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యుఎన్‌టియుసి అధ్యక్షులు బి. సంజీవరెడ్డి ప్రసంగిస్తారు.

ఉపాధ్యాయుల శిక్షణకై దేశంలో 5 పాఠశాలల స్థాపనకు యోచన

కేంద్ర విద్యాశాఖ డిప్యూటీమంత్రి ప్రకటన

పాటియాలా జూన్ 18 (యు. ఎన్ ఐ)

పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ అవసరాల దృష్ట్యా దేశంలోని వేర్వేరు ప్రాంతాలలో మొత్తం 5 ఉపాధ్యాయ శిక్షణ పాఠశాలలు నెలకొల్పుతామని కేంద్ర విద్యా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అరవింద్‌నేతమ్ చెప్పారు.

నేతాజీ సుభాష్ కీడా పోటీల జాతీయ సంస్థ సమారోహోత్సవానికి శ్రీ నేతమ్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ పై విషయం చెప్పారు. పాఠశాలలలో క్రీడలను వ్యాయామాన్ని నిర్బంధ పాఠ్య విషయాలుగా నిర్ణయించినందుకు పంజాబ్ ప్రభుత్వాన్ని శ్రీ నేతమ్ అభినందిస్తూ ఇతర రాష్ట్రాలుకూడా ఈ పద్ధతిని అనుసరించడం మంచిదని అన్నారు.

క్రీడాకారుల బృందమేదీ శాస్త్రీయపద్ధతిలో శిక్షణపొంది ప్రతిభను సాధించనిదే విదేశాలకు వెళ్ళడానికి అనుమతించరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు. ఈ దృష్ట్యానే ఒక వ్యాయామ క్రీడాకారుల బృందం ఒక మల్లయుద్ధ బృందం సింగాపూర్, మంగోలియాలు వెళ్ళడానికి ప్రభుత్వం అంగీకరించలేదని ఆయన చెప్పారు.

ఆరుజాతాలు జరిగిన పునశ్చరణ తరగతుల కోర్టుకు 612 మంది ఉపాధ్యాయులు హాజరైనారని సంస్థ డైరెక్టరు ఆర్ ఎమ్ ఆనంద్ చెప్పారు.

ఢిల్లీలో జనసంఘ్ కార్యకర్తలపై తిరిగి బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ, జూన్ 18 (యు ఎన్ ఐ)

సదర్‌బజార్ సంఘటనలపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ ఆందోళన సాగిస్తున్న జనసంఘ కార్యకర్తలు. పోలీసులకు మధ్య నాలుగుగంటలసేపు హోరాహోరీ పోరాటం జరిగింది.

పదర్శకులు రాళ్ళవర్షం కురిపించగా, పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించినందుకై 53 మంది జనసంఘ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పలువురు జనసంఘ ప్రముఖులు ఉన్నారు.

ప్రదర్శకులు దహనకాండకు యత్నించినట్టు సమాచారం అందడంతో అదుపులో పెట్టేందుకై అగ్నిమాపక బలగాన్ని అధికారులు రప్పించారు.

కేంద్ర సిబ్బంది డి. ఎ. 25 శాతం పెంచాలని ప్రియగుప్త అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 18 (పి.టి.ఐ)

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యంలో 25 శాతం తాత్కాలిక హెచ్చింపు చేయాలని అఖిలభారత రైల్వే పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రియగుప్త కోరారు.

ఈ హెచ్చింపు 1972 ఆగస్టు 1 నుండి సంజూరు చేయాలని ఆయన సూచించారు.

వాండోషంపట్టిన గజేంద్ర గడ్కర్ సూతం గావి. మూడవ వేతన సంఘం నివేదికగాని కరువుభత్యం పునఃపరిశీలనకు ప్రాతిపదికగా ఉండడానికి వీల్లేదని ఆయన అన్నారు. ఉద్యోగుల సంప్రతింపుల స్థాయీ సంఘం ఈ విషయమై వచ్చేనెల ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌తో చర్చలుజరుపుతుంది.

విద్యుదాఘాతం వల్ల ఇద్దరి మృతి

కట్కాక్ జూన్ 18 (యుఎన్ఐ)

ఇక్కడ మేరియాబజార్ ప్రాంతంలో విద్యుదాఘాతానికి గురై ఇద్దరు మృతి చెందారు. మరొకరిని ఆస్పత్రిలో చేర్చారు.

కరెంటు ప్రసరిస్తున్న ఒక తీగచుట్టుకుని ఉన్న స్తంభాన్ని ముట్టుకోవడంతో వీరి ప్రమాదానికి గురైనారు.

20శాతం బోనస్‌కై కొచ్చిన్ రేవు కార్మికుల సమ్మె

కొచ్చిన్, జూన్ 18 (పి.టి.ఐ.)

20శాతం బోనస్ పొందడానికై కొచ్చిన్ రేవు కార్మికులు నిన్న అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఓడల నుండి సరకు దించే కార్యక్రమం, సరకు ఓడలకు ఎక్కించే కార్యక్రమం పూర్తిగా స్తంభించిపోయాయి.

ఇసుక తుపానువల్ల బికనీర్ డివిజన్‌లో రైళ్ళకు అవరోధం

బికనీర్, జూన్ 18 (పి టి ఐ)

గత ఐదురోజులుగా వీచుతున్న ఇసుక తుపానువల్ల ఏర్పడిన ఇసుక దిబ్బలతో కప్పుకొనిపోయిన రైలుదారులపైన ఇసుకను తీసివేయడంలో రైల్వే అధికారులతో సహా దాదాపు 500 మంది సిబ్బంది బికనీర్ డివిజన్‌లోని వివిధ రైల్వేసెక్షన్‌లలో పని చేస్తున్నారు.

ఉత్తర రైల్వే బికనీర్ డివిజన్ సూపరింటెండెంట్ టి ఎస్ బొష్ పత్రికా విలేకరులకు ఈ సమాచారాన్ని తెలిపారు. ఇసుకను తొలగించివేసున్న రైల్వే సిబ్బందికి నిధిని ఆహారాన్ని తీసుకొనివెళ్ళడానికి ఐదు స్పెషల్ బెయిన్లనుపయోగిస్తున్నారు. బికనీర్ సూరత్‌గఢ్ సెక్షన్‌పై కొన్ని గామాలు కెవలం రెలు టాంకర్లలో తెచ్చే నీటిపైనే ఆధారపడి జీవిస్తాయి. ఆ గామాలకై రెండు రైళ్ళలో మంచినీటిని చేరవేస్తున్నారు. బికనీర్ డివిజన్‌లో నలభై కిలోమీటర్ల వేగంతో ఇసుక తుపానులు వీచుతున్నాయి.

విజయవాడలో డీసెల్ ఆయిల్ కొరత వల్ల లారీల స్తంభన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జూన్ 18

డీసెల్ ఆయిల్ కొరత వల్ల విజయవాడలోని లారీలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయి రవాణా కార్యక్రమాలుపూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉంది.

విశాఖ రిఫైనరీ నుండి డీసెల్ ఆయిల్ తీసుకురావడానికి అవసరమైన వాగన్‌లు లభించనందువల్లనే ఈ పరిస్థితి ఏర్పడినట్టు రాష్ట్ర లారీ యజమానుల సంఘం పేర్కొన్నది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, అమ్మం, వరంగల్, కర్నూల్, అనంతపురం జిల్లాలో కూడా దాదాపు ఇలాంటి పరిస్థితి ఎదురైనట్టు తెలుస్తున్నది.

అయితే, వాగన్లు అందుబాటులో లేవనడం వాస్తవం కాదని రైల్వే అధికారి ఒకరు ఖండించారు.

స్టీల్ బ్యాంక్ ఏర్పాటు వల్ల సరఫరా పరిస్థితి మెరుగు

న్యూఢిల్లీ, జూన్ 18 (యుఎన్ఐ)

కొన్ని ముఖ్యమైన రకాల ఉక్కువస్తువులకు లభ్యం కావడంతో, అనేక ప్రాజెక్టులు సరైన సమయంలో పూర్తికావడానికి ప్రభుత్వం నెలకొల్పిన స్టీల్ బ్యాంక్ తోడ్పడింది.

ప్రధాన అవసరాలకు కావలసిన ముఖ్యమైన రకాల ఉక్కును సరఫరా చేయడంలో ఈ బ్యాంకు విజయంసాధించింది.

అనేక రకాల స్టెయిన్‌లెస్‌స్టీల్‌ను యీ బ్యాంకు దిగుమతి చేసుకున్నది.

రెండు అంచెలుగా ఐదవ ప్రణాళిక అమలు

న్యూఢిల్లీ, జూన్ 18 (పి టి ఐ)

ఐదవ పంచవర్ష ప్రణాళిక (1974-79) లలో రెండుదశలుంటాయి. ప్రణాళిక మొదటి అర్ధభాగంలో ఈవరకే పెట్టుబడులు పెట్టి ఉత్పాదకశక్తిని కల్పించిన పరిశ్రమల పథకాలను అవసరమైన మేరకు విస్తరించుతారు.

ఇక రెండవ అర్ధభాగంలో, పంచవర్ష ప్రణాళిక తొలిసంవత్సరాలలో చేపట్టి నిర్మాణపు పనులు కొనసాగించుతున్న పథకాల పూర్తికి శ్రద్ధ తీసుకొంటారు.

దేశ ఆర్థికవ్యవస్థపై ఏర్పడుతున్న ఒత్తిడులను అధిగమించి ఐదవ ప్రణాళికకై నిర్ణయించిన లక్ష్యాలను అందుకొనడానికి ప్రణాళికా సంఘం పైవిధంగా ఆలోచిస్తున్నది.

మనకుగల ఆర్థిక తదితర వనరులను వివిధ పథకాలు కార్యక్రమాలపై వినియోగించి వానిని పూర్తిచేయడానికి ఎక్కువ కాలంపట్టినా శీఘ్రంగావలికాలను అందుకొనజాలని స్థితి ఏర్పరచే ఐదులు పైవిధంగా ప్రణాళికా పథకాలను చేపట్టడం తగునని ప్రణాళికా నిపుణులు భావిస్తున్నారు. మనకుగల పెట్టుబడులను త్వరగా ఉత్పత్తి అందే పథకాలపై వినియోగించడం వల్ల ఎక్కువ సంపద సృష్టింపబడి ప్రణాళిక రెండవభాగంలో చేపట్టే పథకాలపై వినియోగించడానికి వీలవుతుందని ప్రణాళికా సంఘంవర్గాలు భావిస్తున్నాయి.

ఆహారధాన్యాలు ఇతర జీవితావసరవస్తువుల ధరలు పెరుగకుండా నరసమైన స్థాయిలో ఉంచేలా చేయాలని ఆ విధంగా ధరలలో నిలుకడ తేగలిగితే ధరలను వేతనాలు, వేతనాలు ధరలను పెన్నాడే పరిస్థితిని నివారించవచ్చని అప్పుడే కనీసావసరాలను పూర్తిచేసే కార్యక్రమం విజయవంతంకాగలదని ప్రణాళికా సంఘం అభిప్రాయపడుతున్నది.

ఐదవప్రణాళిక పూర్వార్థంలో ఉత్పత్తిని గరిష్ఠస్థాయికి తేగలిగితే ప్రణాళికాకాలంలో మిగతా సంవత్సరాలలో ఆర్థికరంగంలో త్వరితగతిన అభివృద్ధిని స్వాధించవచ్చని ప్రణాళికా సమాంగ విశ్వసిస్తున్నది. ఇట్టి విధానాన్ని అనుసరించడంవల్ల ప్రణాళికను సమర్థంగా అమలు పరచవచ్చును. ఈ ప్రణాళికా కాలంలో పూర్తిచేయాగలిగే పథకాలనే ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో చేపట్టుతారు.

రాష్ట్రాల పంచవర్ష ప్రణాళికకు ఏమేరకు నిధులను కేటాయించవలసున్నదీ ప్రణాళికా సంఘం తాత్కాలిక అంచనాలను తెలియచేసినది. ఆరవ ఫైనాన్స్‌కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందిన తర్వాతవాని రాష్ట్రాలకు కేటాయించే నిధులను నిశ్చయంగా తేల్చడం సాధ్యంకాదు. నాలుగవ ప్రణాళికలో రాష్ట్రాలకు కేటాయించిన మేరకు ఐదవ ప్రణాళికలో నిధుల కేటాయింపు ఉండగలదు. నాలుగవ ప్రణాళికలో రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చిన సహాయం 35వందల కోట్లు. జులై ఆగస్టు నెల్లో రాష్ట్రాల ఐదవ ప్రణాళికలపై ప్రణాళికా సంఘం చర్చలు జరుపుతుంది. సెప్టెంబర్ ఆఖరు వరకు ఐదవ ప్రణాళిక ముసాయిదా తయారు కాగలదు.

అలీగఢ్ యూనివర్శిటీని త్వరగా తెరువాలని ప్రభుత్వానికి అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 18 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ జమాత్ ఇస్లామి విద్యార్థి వర్గం నేడు సమావేశమై అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని త్వరగా తెరిపించాలని అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయ సవరణ చట్టాన్ని రద్దుచేయాలని, అలీగఢ్ విశ్వవిద్యాలయ విద్యార్థులసంఘం పై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని భారత ప్రభుత్వాన్ని కోరినది.

ఆరు లక్షల మందికి ఉద్యోగాల కల్పనకు పథకాల మంజూరీ

న్యూఢిల్లీ, జూన్ 18 (యుఎన్ఐ)

1973-74లో దాదాపు ఆరు లక్షల మంది విద్యావంతులకు ఉద్యోగాల కల్పనకై రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రపాంతాలు పథకాలను తయారు చేశాయి.

ప్రణాళికా సంఘం ఉద్యోగ కల్పన విభాగం ఈ పథకాలకు తమ ఆమోదాన్ని తెలిపినది. ఈ విభాగం రాష్ట్రాలకు కేంద్రపాంతాలకు ఇప్పటివరకు 99 కోట్ల రూపాయలు ఈ పథకాలు అమలుకు గాను మంజూరు చేసినది.

ఉపాధ్యాయులు శిక్షణకై దేశంలో 5 పాఠశాలల స్థాపనకు యోచన

కేంద్ర విద్యాశాఖ డిప్యూటీమంత్రి ప్రకటన

పాటియాలా జూన్ 18 (యు. ఎన్ ఐ)

పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ అవసరాల దృష్ట్యా దేశంలోని వేర్వేరు ప్రాంతాలలో మొత్తం 5 ఉపాధ్యాయ శిక్షణ పాఠశాలలు నెలకొల్పుతామని కేంద్ర విద్యా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అరవింద్‌నేతమ్ చెప్పారు.

నేతాజీ సుభాష్ క్రీడా పోటీల జాతీయ సంస్థ సమారోహోత్సవానికి శ్రీ నేతమ్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ పై విషయం చెప్పారు. పాఠశాలలలో క్రీడలను వ్యాయామాన్ని నిర్బంధ పాఠ్య విషయాలుగా నిర్ణయించినందుకు పంజాబ్ ప్రభుత్వాన్ని శ్రీ నేతమ్ అభినందిస్తూ ఇతర రాష్ట్రాలుకూడా ఈ పద్ధతిని అనుసరించడం మంచిదని అన్నారు.

క్రీడాకారుల బృందమేదీ శాస్త్రీయపద్ధతిలో శిక్షణపొంది ప్రతిభను సాధించనిదే విదేశాలకు వెళ్ళడానికి అనుమతించరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు. ఈ దృష్ట్యానే ఒక వ్యాయామ క్రీడాకారుల బృందం ఒక మల్లయుద్ధ బృందం సింగాపూర్, మంగోలియాలు వెళ్ళడానికి ప్రభుత్వం అంగీకరించలేదని ఆయన చెప్పారు.

ఆరుజాతాలు జరిగిన పునశ్చరణ తరగతుల కోర్టుకు 612 మంది ఉపాధ్యాయులు హాజరైనారని సంస్థ డైరెక్టరు ఆర్ ఎమ్ ఆనంద్ చెప్పారు.

బెలూచిస్తాన్‌కు పాక్ సైన్యం తరలింపులో ఆంతర్యం

న్యూఢిల్లీ, జూన్ 18 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్ ప్రభుత్వం బాలుగు డివిజన్ల సైన్యాన్ని బెలూచిస్తాన్‌కు పంపడం కేవలం గిరిజనుల తిరుగుబాటును అణచివేయడానికి మాత్రమేకాదని, ఇందుకు మరికొన్ని కారణాలుకూడా ఉన్నాయని తెలిసింది.

భుట్టో ఇటీవల టెహరాన్ సందర్శించినప్పుడు ఇరాన్‌రాజుతో జరుగుతున్న ఒప్పందాన్ని అమలు జరపడం ప్రారంభించారని పాకిస్తాన్ పత్రికల వార్తలవల్ల వికసనుపుతున్నది.

పాకిస్తాన్ బెలూచిస్తాన్ కొద్దిదూరంలోనే ఇరాన్ మూడు వైమానిక స్థావరాల నిర్మాణాన్ని పూర్తిచేసినట్టు తెలిసింది.

విధానపరిషత్తులో మైసూర్ వ్యవసాయ మంత్రి క్షమాపణ

బెంగుళూరు, జూన్ 18 (యుఎన్ఐ)

ప్రభుత్వ సంస్థలపై నియమించబడిన రెజిస్ట్రేషన్ కమిటీ నివేదికపై చర్చకు సమాధానమిస్తున్నప్పుడు తాను ఉపయోగించిన భాషపట్ల వ్యవసాయ మంత్రి కె హెచ్ పాటిల్ మొన్న విధాన పరిషత్తులో క్షమాపణ చెప్పుకున్నారు.

నివేదికపై చేసిన కొన్ని వ్యాఖ్యలను ఆయన ఉపసంహరించుకున్నారు.

మంత్రి క్షమాపణ చెప్పుకున్న దృష్ట్యా ఆయనపై వచ్చిన హక్కుల తీర్మానాల వ్యవహారం ముగిసినట్టే. భావిస్తున్నానని పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎస్. డి. గౌండర్ చెప్పారు.

నేపాల్‌లో తీవ్రవాదుల హత్యాకాండ విచారణ ట్రిబ్యునల్ రద్దు

కాట్మండు, జూన్ 18 (యు. ఎన్. ఐ)

నక్సలైట్ ఉద్యమం తరహాలో నేపాల్ తూర్పు ప్రాంతంలో కొద్ది నెలల క్రితం తీవ్రవాదుల హింసాకాండలో భాగంగా జరిగిన హత్యలపై దర్యాప్తునకు నెలకొల్పిన ప్రత్యేక ట్రిబ్యునల్‌ను నేపాల్ ప్రభుత్వం రద్దు చేసినది.

గత జనవరిలో ఏర్పాటైన ట్రిబ్యునల్ రద్దయినట్టు తెలుపుతూ అధికార వార్తా సంస్థ జారీ చేసిన ప్రకటనలో కారణాలను కాని ట్రిబ్యునల్ తనపని పూర్తి చేసినదా లేదా అనే విషయాన్ని కాని పేర్కొనలేదు.

ఇసుక తుపానువల్ల బికనీర్ డివిజన్‌లో రైళ్ళకు అవరోధం

బికనీర్, జూన్ 18 (పి టి ఐ)

గత ఐదురోజులుగా వీచుతున్న ఇసుక తుపానువల్ల ఏర్పడిన ఇసుక దిబ్బలతో కప్పుకొనిపోయిన రైలుదారులపైన ఇసుకను తీసివేయడంలో రైల్వే అధికారులతో సహా దాదాపు 500 మంది సిబ్బంది బికనీర్ డివిజన్‌లోని వివిధ రైల్వేసెక్షన్‌లలో పని చేస్తున్నారు.

ఉత్తర రైల్వే బికనీర్ డివిజన్ సూపరింటెండెంట్ టి ఎస్ బొష్ పత్రికా విలేకరులకు ఈ సమాచారాన్ని తెలిపారు. ఇసుకను తొలగించివేసున్న రైల్వే సిబ్బందికి నిధిని ఆహారాన్ని తీసుకొనివెళ్ళడానికి ఐదు స్పెషల్ బెయిన్లనుపయోగిస్తున్నారు. బికనీర్ సూరత్‌గఢ్ సెక్షన్‌పై కొన్ని గామాలు కెవలం రెలు టాంకర్లలో తెచ్చే నీటిపైనే ఆధారపడి జీవిస్తాయి. ఆ గామాలకై రెండు రైళ్ళలో మంచినీటిని చేరవేస్తున్నారు. బికనీర్ డివిజన్‌లో నలభై కిలోమీటర్ల వేగంతో ఇసుక తుపానులు వీచుతున్నాయి.

ఉచిత బహుమానం

మీరు ఫిలిప్స్ ఫిలెటినా కొన్నప్పుడు



ఫిలిప్స్ ఫిలెటినా, 2బ్యాండ్స్, రు.177/-

ఎక్స్‌ట్రాలతో సహా. ఇతర పన్నులు అదనం.

"జాతీయ కార్యక్రమాలకు రీజైన శ్రోతలు". దిద్దగల్గిన మా 2-బ్యాండ్ ఫిలెటినా, పిలోట్, ఎ.ఐ.ఆర్., వివిధ భారతి వంటి మీ అభిమాన స్టేషన్ల నుండి మీకు మనోరంజకమైన కార్యక్రమాలను వినిపిస్తుంది. ఇప్పుడు, ఇది మీకోసం అత్యంత ఉపయోగకరమైన ఒక గృహోపకరణాన్ని బహుమానంగా కూడా తెస్తోంది, అదీ శేషం ఉచితంగా! మీ కుటుంబము యొక్క ఆనందము కొరకు నేడే కొనండి, ఫిలెటినా.

ఫిలిప్స్

(ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్)

త్వరపడండి! సరకు ఉన్నంతవరకే ఈ సదవకాశం.

విజయ్ మీ కోసమే!

ఘాటైన వారికి ఘాటైన సిగరెట్ మిశ్రమము మరియు రుచి — రెండింటిలోను నిశ్చితమైన విజయం! విజయ్ మీ కోసమే! అభినందనలు.

50 పై.కు 10

క్రొత్త విజయ్

స్పెషల్ సిగరెట్...

మిశ్రమమే దీని విజయం

వియస్‌టి ఉత్పాదనం

బి. కామ్ పార్ట్ II పరీక్షా ఫలితాలు

HYDERABAD, June 18

Following is the provisional list of successful candidates of Osmania University. B.Com. Part II (special) annual examination, held in March/April, 1973.

Roll No. 20463 — Shailesh Chandra has passed in First Division.

Roll Nos. — 20465 and 20514 have passed in Second Division.

N.B. The provisional certificates for the successful candidates will be issued at the Colleges concerned, where the candidate has studied.

The Memorandum Marks will be issued by the principals of Colleges after 3 days from the date of publication of results.

Following is the provisional list of successful candidates of Osmania University, B.Com. Part II (general and special) annual examination — Part of the Examination held in March, 1973.

First Division in Order of Merit.

21482 Indumathi G. of Andhra Mahila Sabha, Hyderabad.

20593 R. Venkatramana of Nizam College, Hyderabad.

Second Division in order of Roll Nos.

18071
18280 81 82 88 90 99
18302 03 43 44 53 54 62 92 93 94 95
18400
18565
18674
18766 95
18930
19188
19466
